
andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.2 ; కనిష్ఠం 18.7

కామారెడ్డి
జిల్లా వార్తలు

5

శుక్రవారం 15 ఆగస్టు 2025



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రోగులు



దోమకొండలో...

జ్వర భయం

సీజనల్ వ్యాధులతో మంచం పడుతున్న పల్లెలు

- జిల్లాలో వ్యాపిస్తున్న విష జ్వరాలు
- భయపెడుతున్న వైరల్, డెంగీ, టైఫాయిడ్, డయేరియా
- రోజురోజుకూ పెరుగుతున్న దోమకాటు బాధితులు
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెడుతున్న జనం

కామారెడ్డి టౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): వైరల్ ఫీవర్‌లతో రోజురోజుకూ జిల్లా ప్రజలు హడలెత్తిపోతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతూ అవగాహన కల్పిస్తున్న ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వల్లనో లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్లనో దోమకాటు, విష జ్వరాలతో జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ప్రజల్లో ఎక్కువగా కనబడుతుంది. ఇప్పటికే జిల్లాలో డెంగి, డయేరియా కేసులు చాప కింద నీరులా పెరుగుతూ వస్తున్నాయి. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూ కడుతున్నారు. ఇప్పటికే పల్లె, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి చాలా చోట్ల నీటి నిల్వలు, దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేసిన పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో మలేరియా, డెంగి భారిన పడి చికిత్స పొందుతున్నారని సమాచారం. ముఖ్యంగా చిన్నపిల్లలు తీవ్ర జ్వరం, దగ్గు, జలుబు, తల నొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. మరికొందరు తీవ్ర జ్వరం, కఫంతో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడడంతో ఆయా ఆసుపత్రులలో ఇన్‌పేషంట్‌లుగా చేరి రోజుల తరబడి చికిత్సలు పొందుతున్నారు.

విజృంభిస్తున్న దోమకాటు వ్యాధులు

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాల్లో పేరుకపోయిన చెత్తను, పిచ్చిమొక్కలు, నీటి నిల్వలపై దృష్టి సారించకపోవడంతో జిల్లాలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అందులోనూ చిన్నారులే ఎక్కువగా ఈ వ్యాధి భారిన పడడంతో తల్లిదండ్రుల్లో భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయి.వర్షాలకు పలు చోట్ల రహదారులు కోతకు గురై గుంతలు ఏర్పడి నీరు నిలవడంతో దోమలు వృద్ధి చెంది పగలు రాత్రి అనే తేడా లేకుండా కుడుతూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ జ్వరాలన్నింటిలోనూ ఎక్కువగా డెంగి, మలేరియా, చికెన్‌గున్యా కేసులు ఉంటున్నాయి. డెంగి కేసుల వివరాలు అధికారుల వద్ద ఉంటున్నప్పటికీ మలేరియా, చికెన్‌గున్యాకు సంబంధించిన వివరాలు ప్రైవేట్ ఆసుపత్రులు అందించడంలేదని తెలుస్తోంది. ఈ కేసులు సైతం పలు ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదు అవుతున్నాయి. గత మూడు నెలల కాలంలో అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం 29 కేసులు నమోదయ్యాయి. ఇటీవల రాజంపేట మండలంలోని ఎల్లాపూర్‌తండాలో డెంగి కేసులు నమోదు కావడంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు రక్తపరీక్షలు నిర్వహించారు.

పెరుగుతున్న డయేరియా కేసులు

ప్రతీ ఏటా వర్షాకాలం వచ్చిందంటే కొత్త నీటితో పాటు వ్యాధులు వస్తాయి. అందులో ప్రధానమైనది డయేరియా (అతిసారం) వ్యాధి. తాగే నీరు ఇతర జలవనరులు పరిశుభ్రంగా లేకపోవడం కలుషిత ఆహారం తీసుకోవడం వంటి పలు కారణాలతో డయేరియా వ్యాపిస్తోంది. ఇటీవల తాడ్వాయి మండలంలో పది మంది వరకు డయేరియా భారిన పడి ఆసుపత్రుల్లో చికిత్స పొందాల్సి వచ్చింది. కొన్ని సందర్భాల్లో ఈ వ్యాధి ప్రాణాంతకంగా మారుతోంది. ఈ వ్యాధి వల్ల జిల్లాలోని పలు పట్టణ, గ్రామీన ప్రాంతాల్లో వాంతులు, విరేచనాలతో మంచాన పడుతున్నారని తెలుస్తోంది. ఏటా వర్షాకాలంలో పారిశుధ్య లోపంతో అతిసారం ప్రబలుతోంది. నిత్యం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో 5-10 మంది వరకు డయేరియా కేసులు నమోదు అవుతున్నాయి. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది (మిగతా 8వ పేజీలో)



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

దారి దోపిడీ దొంగల అరెస్టు

- కదులుతున్న లారీ కంటైనర్‌లో సెల్‌ఫోన్‌లు, హెడ్‌సెట్‌ల చోరీ
- చోరీకి పాల్పడిన మధ్యప్రదేశ్ ముఠా అరెస్టు
- ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): దారి దోపిడీకి పాల్పడిన మధ్యప్రదేశ్ దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. గురువారం కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవునిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్-44 రోడ్డుపైన కొందరు వ్యక్తులు బైక్‌పైన వచ్చి నిజామాబాద్ వైపు వెళ్తున్న రన్నింగ్ లారీ కంటైనర్‌లోకి చొరబడి సెల్‌ఫోన్‌లు, హెడ్‌సెట్‌లు గత నెల 11న దొంగిలించుకుని పోయారని తెలిపారు. దొంగతనానికి సంబంధించి దేవునిపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు కాగా ఏఎస్పీ చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో రెండు స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దివాస్ జిల్లాకు చెందిన ప్రదీఫ్‌హుడా, విమల్ సిసోడియా, రితిక్‌ఝూంజ, మాల్వియాదీపక్, దేవిసింగ్ సిసోడియా దొంగతనానికి పాల్పడ్డారని గుర్తించామని తెలిపారు. అందులో ముగ్గురు రితిక్ ఝూంజ, మాల్వియా దీపక్, దేవిసింగ్ సిసోడియాలను పట్టుకుని విచారించగా చేసిన దొంగతనాని వెల్లడించారన్నారు. హైవేపై వెళ్తున్న లారీకంటైనర్‌ను బైక్‌పై వెంబడించి లారీకి దగ్గరగా వెళ్లి సీల్‌లను కట్టర్లతో కట్‌చేసిన తర్వాత లారీలోకి చొరబడి సెల్‌ఫోన్‌లు, హెడ్‌సెట్‌లను దొంగిలించామని విచారణలో వివరించారని తెలిపారు. లారీలో అలికిడి రావడంతో డ్రైవర్ లారీ ఆపడంతో వెంటనే చాకుతో అతనిని బెదిరించి పారిపోయారని తెలిపారు. ఈ ముఠా గతంలోనూ ఇలానే దారి దోపిడీలు చేశారని తెలిపారు. నిందితులలో మరో ఇద్దరు ప్రదీప్‌హూడా, విమల్ సిసోడియాలు పరారీలో ఉన్నారని వారిని సైతం త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.అరెస్టుచేసిన ముగ్గురు నిందితుల వద్ద నుంచి ఒక పల్సర్‌బైక్, కత్తి,మూడు మొబైల్ ఫోన్‌లు, ఒక కట్టర్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో పాల్గొని హైవేపై దారిదోపిడి కేసులను ఛేదించిన ఏఎస్పీ చైతన్యరెడ్డి, సీఐరామన్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, కానిస్టేబుల్ రవికిరణ్,రామస్వామి, అరుణ్ తదితరులను ఎస్పీ అభినందించారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని ఆయా వార్డుల్లోని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పట్టణ పోలీసులు తెలిపారు. గురువారం 46, 47 వార్డుల పరిధిలో వినాయక నవరాత్రులు, సీసీ కెమెరాల ఏర్పాట్లపై అవగాహన కల్పించారు. వినాయక చవితినవరాత్రుల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని భద్రత ఉండేలా చూసుకోవాలన్నారు. ఎవరైన గుర్తు తెలియని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుల్ ప్రవీణ్‌గౌడ్, నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

పంద్రాగస్టు ఏర్పాట్లు పూర్తి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి హాజరై జాతీయ జెండాను ఉదయం 9.30 నిమిషాలకు ఆవిష్కరించనున్నారు. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇందిరాగాంధీ స్టేడియంలో వివిధ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులతో వైభోవోపేతంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.





రాజీవ్‌గాంధీ సద్భావన యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

సద్భావన జ్యోతి యాత్రకు

స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి టౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్‌శ్రీనివాస్‌రావు,యువజన కాంగ్రెస్ రాష్ట్రనాయకుడు మహమ్మద్‌ఇలియాస్‌లు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్పనేత రాజీవ్‌గాంధీ అని అన్నారు. రాజీవ్ హయంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దేశం సంఘటితం కోసం కృషిచేశారని కొనియాడారు.యువతకు 18 సంవత్సరాల్లోనే ఓటుహక్కు కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషించారని,పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం వంటివి రాజీవ్‌గాంధీ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి యువతరం ఆయన ఆశయాలను, సిద్దాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశపురోగతికి పాటుపడాలని నాయకులు పిలుపునిచారు. గత 34 సంవత్సరాల కిందట మొదలైన రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్ర కామారెడ్డికి చేరుకోగా ఘన స్వాగతం పలికామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, బ్లాక్‌కాంగ్రెస్‌నాయకుడు గోనె శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్,ఐరేనీ సందీప్, సిరాజుద్దీన్,ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

అధిక వర్షాలతో నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నాం

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలు కురిసినా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వీసీలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 43 లో లెవల్ బ్రిడ్జిలు ఉన్నాయని ప్రస్తుతం వాటిపై ఎలాంటి వరద నీరు ప్రవహించడం లేదని తెలిపారు. ముందస్తు చర్యగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, గ్రామ పంచాయతీ, పోలీసు, రెవెన్యూ అధికారులతో టీమ్స్ ఏర్పాటు చేసి వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామని తెలిపారు. అవసరమైతే ప్రజల, వాహనాల రాకపోకలు ఆపివేస్తామని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టామ్.. టామ్ వేయించామని, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. డిచ్‌పల్లిలో ఉన్న ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేస్తున్నామని ప్రతీ మండలంలో జేసీబీ, టోయింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వరద విధుల్లో పాల్గొనే సిబ్బందికి రెయిన్‌కోట్స్, ఇతర సామగ్రి అందించామని అవసరమైతే బాధితులను తరలించడానికి పాఠశాలలు, గ్రామ పంచాయతీ భవనాలు, ఫంక్షన్‌హాల్‌లో రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేష్‌చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్‌లు విక్టర్, చందర్‌నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కామారెడ్డి పట్టణ చెరువును పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి పట్టణ పరిధిలోని పెద్దచెరువుని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పరిశీలించారు. ప్రస్తుత నీటిమట్టం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కురిసిన వర్షాలతో చెరువు నుండి అలుగు పారుతున్నందున కామారెడ్డి పట్టణం నుండి దేవునిపల్లికి అలుగు నుండి ప్రజలు ప్రయాణించకుండా భారికేడ్లను ఏర్పాటుచేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. చెరువు పూర్తి స్థాయిలో నిండి ఉన్నందున చేపలు పట్టడానికి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

వేటకు వెళ్లవద్దని మత్స్యకారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ మల్లేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైనా సేవలను అందించాలి

దోమకొండ(బీబీపేట): ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైనా సేవలను అందించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మండలంలోని తుజాల్‌పూర్ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్‌ను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలను, వాగుల ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం కలిగే ప్రాంతాల్లో ఏఎన్‌సీల యొక్క ఈడీడీలను తెలుసుకుని ప్రసూతికి సిద్ధంగా ఉన్న గర్భిణీలను డెలివరీ కోసం ముందుగానే ఆసుపత్రికి తరలించాలన్నారు.

కాజ్‌వే పై నీరు ముంచెత్తే పరిస్థితి ఏర్పడితే వాహన రాకపోకలను తక్షణమే మళ్లించాలి

భారీ వర్షాల కారణంగా పాల్వంచ మర్రి-భిక్కనూరు రహదారిపై ఉన్న కాజ్‌వే పై నీరు ముంచెత్తే పరిస్థితి ఏర్పడితే వాహన రాకపోకలను తక్షణమే మళ్లించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. గురువారం పాల్వంచ మర్రి-భిక్కనూరు రహదారిపై ఉన్న కాజ్‌వే ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎండ్‌బీ ఈఈ మోహన్, అధికారులు, పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



భిక్కనూరులో అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

భిక్కనూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సూచించారు. గురువారం భిక్కనూరు మండలకేంద్రంలోని రైతువేదికలో అన్నిశాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో శాఖకు సంబంధించి అధికారులతో మాట్లాడుతూ ఆ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సమస్యలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వవహరించే అధికారులు, సిబ్బంది ఇప్పటినుండి తీరు మార్చుకోవాలని, ప్రతిఒక్కరి తీరు పట్ల తనకు పూర్తి సమాచారం ఉందని అన్నారు. మరల మండల సమీక్షా సమావేశంలోపు తీరు మార్చుకోని చర్యలు తప్పవన్నారు. ఉద్యోగులకు ఏమైనా సమస్యలుంటే తనకు ఫోన్ ద్వారా గానీ, నేరుగా తన క్యాంపు కార్యాలయానికి రావోచ్చని సూచించారు. అధికారులు తమ విధుల పట్ల అంకితబావంతో పనిచేస్తే మండలాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అధికారులు, సిబ్బంది వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి, తహసీల్దార్ సునీత, మండల వైద్యాధికారిణీ యేమిమా, ఎంఈవో రాజ్‌గంగారెడ్డి, ఏఈ సంకీర్త్, ఏపీఎం సాయిలు, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ పథకం పేదవాడికి అందేలా చూస్తున్నాం

రాజంపేట, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేదవాడికి అందేలా చూస్తున్నామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నూతన రేషన్‌కార్డులను పంపిణీచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేదవాడికిఅందేలా చూస్తున్నామని గతంలో ప్రవేశపెట్టిన పథకాలు ఆరోగ్యశ్రీ,104,108,రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు వంటివిపేదలకు బాసటగా నిలిచాయని తెలిపారు.ఉచిత విద్యుత్, ఉచితబస్సుప్రయాణం, రుణమాఫీ వంటి పథకాన్ని ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోలేని సన్న బియ్యం పంపిణీ తెలంగాణలో ఉందని తెలిపారు. 10 సంవత్సరాలలో ఒకరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వని అసమర్థులు నేడు ప్రజాప్రభుత్వంలో నూతనరేషన్‌కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలకృష్ణ,ఎంపీఓ రఘురాం, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న చంద్రకాంత్‌రెడ్డి



విద్యుత్‌శాఖ డీఈకి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): విద్యుత్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 యూనియన్ నాయకులు గురువారం డీఈ కళ్యాణచక్రవర్తి చాంబర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమకొండ, కామారెడ్డిలో ఉద్యోగస్తులకు కనీస అవసరాలు అయిన బాత్రూంలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయమై డీఈని నిలదీశామని అన్నారు.అదేవిధంగా గత 15 సంవత్సరాలుగా ఎల్లారెడ్డికి చెందిన ఏఎల్ఎం డీవీగంగారాం సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా,ఆరోగ్యమానసిక పరంగా కృంగిపోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.వరంగల్‌లోని ముఖ్య కార్యాలయం నుండి గంగారాం సమస్యలు పరిష్కరించాలని సీఎండీవరుణ్‌రెడ్డి లెటర్ పంపిన ఎల్లారెడ్డి, కామారెడ్డి డీఈలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. 30 రోజుల్లో గంగారాం సమస్యలుపరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్, కార్యదర్శి శ్రీనివాస్, కార్యనిర్వహక అధ్యక్షుడు జగదీష్, కార్యనిర్వహక కార్యదర్శి పర్వయ్యకామారెడ్డి డివిజన్ అధ్యక్షుడు రాములు,కార్యదర్శి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో గణనీయంగా తగ్గిన

రోడ్డు ప్రమాదాలు, మరణాలు

కామారెడ్డి టౌన్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్నభద్రత చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా గత ఏడాది కాలంతో పోల్చితే ఈ ఏడాది 7 నెలల కాలంలో 41 రోడ్డుప్రమాదాలు, 44 మరణాలు తగ్గాయని ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. ప్రమాదాలు 2024 సంవత్సరంలో 170 కాగా ప్రస్తుతం 129 అయినాయి. ఇందులో 2024 సంవత్సరంలో 179 మరణాలు సంభవించగా 2025లో 135 మరణాలు సంభవించాయి. 2024 సంవత్సరంలో 315 మంది గాయపడగా 2025లో 272 మంది గాయపడ్డారని తెలిపారు. జిల్లాలో రహదారి భద్రత, ప్రతి రోజు వాహనాల తనిఖీలు,డ్రంక్‌డ్రైవ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, అతివేగంగా ప్రయాణం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలను గుర్తించి కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సుంకాలను రద్దు చేయాలి

- సీపీఐ కార్యదర్శి ల్యాగల దశరథ్

రామారెడ్డి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, ఏఐ టియుసి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ల్యాగల దశరథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాలరాజ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం పై 50 శాతం సుంకం రద్దు చేయాలని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా భారతదేశం పైన 50 శాతం సుంకాన్ని విధించడాని వ్యతిరేకిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ అనే నినాదంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్న అమెరికా సామ్రాజవాద కార్పోరేట్ బహుళ జాతి కంపెనీలు వ్యవసాయ. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు హైదర్, రాజేందర్, సుక్కుద్దీన్, బడా హైదర్, రాములు, శ్రీనివాస్, జలాల్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం కోసం బ్రతికిన వారు హేమలత లవణం

● ప్రకృతి వైద్యులు మంతెన సత్యనారాయణ



హేమలత, లవణం విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పోచారం, మంతెన సత్యనారాయణ

రుద్రూరు,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): సమాజ సేవ కోసం బ్రతికిన వారు హేమలత, లవణం అని ప్రకృతి వైద్యులు డాక్టర్ మంతెన సత్యనారాయణ అన్నారు. రుద్రూరు మండలంలోని అక్బర్‌నగర్ గ్రామంలో ఉన్న సంస్కార్ ప్రకృతి ఆశ్రమంలో గురువారం ప్రకృతి ఆసుపత్రి వ్యవస్థాపకులు హేమలత, లవణం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ హజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంతెన సత్యనారాయణ మాట్లాడుతూ సంస్కార్ ఆశ్రమం ఏర్పాటు చేసి హేమలత, లవణం ప్రకృతి ఆశ్రమాన్ని అమ్మలాగా తమకు అప్పజెప్పారని దాని కోసం వారి ఆలోచనలు భాగంగానే ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా సంస్కార్ ప్రకృతి ఆశ్రమాన్ని సొంత కూతురు కంటే ఎక్కువగా చూస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ డైరెక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ హేమలత లవణం దంపతులు మూఢచారాల నిర్మూలన, జోగిని వ్యవస్థ నిర్మూలన కోసం పాటుపడేవారని జిల్లాలో అయా గ్రామాల్లోని గతంలో ఈ మూఢ నమ్మకాలు, జోగిని వ్యవస్థ వంటి ఆచారాలు అధికంగా ఉండేవని వీటిని నిర్మూలన కోసం వర్నిమండలంలోని సంస్కార్ ప్లాన్ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి ప్రస్తుతం గ్రామాల్లో మూఢనమ్మకాలు, చేతబడి తగ్గిపోయి జోగిని వ్యవస్థ పెద్ద దురాచారమని అలాంటి దురాచారాన్ని హేమలత, లవణం సహకారంతో 50మంది కార్యకర్తలుగా ఏర్పడి 20సంవత్సరాల పాటు ఆ జోగిని వ్యవస్థను నిర్మూలించేందుకు గ్రామ గ్రామాన కమిటీలు వేసి నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారన్నారు.

● ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పదంతో ఉండాలని మానవసేవే మాధవ సేవ అనే కోణంలో ఉంటూ ఎక్కడో పుట్టి నిజామాబాద్ జిల్లా ప్రాంతానికి సేవ చేసేందుకు వచ్చి ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆదుకుని జోగిని వ్యవస్థ, మాఢనమ్మకాల వంటి నమ్మకాలను పాలద్రోలేందుకు హేమలత, లవణం కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుందర్, జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట అరుణ్, నాయకులు పత్తి రాము, పత్తి లక్ష్మణ్, సంజీవ్‌రెడ్డి,అక్కపల్లి నాగేందర్, సంజీవ్ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన

కోటగిరి,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో విద్యుత్ ప్రమాదాల నివారణపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కోటగిరి ట్రాన్స్‌కో ఏఈ బుజ్జిబాబు సూచించారు. కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ విద్యుత్ పొదుపు కెపాసిటర్లను అమర్చడం ద్వారా లాభాలను వివరించారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపడిన విద్యుత్ వైర్లు, లూజ్ లైన్‌లు, వంగిన, విరిగిన స్తంభాలు, చెట్టు కొమ్మలు తగలడం వంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే 1912అనే టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో శెట్‌పల్లి సొసైటీ చైర్మన్ మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగిరెడ్డి రాజేశ్వర్

మోర్తాడ్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్‌పల్లి పీఏసీఎస్ సింగిరెడ్డి రాజేశ్వర్ (65) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని ఎస్సై రాము తెలిపారు ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. దొన్కల్ గ్రామానికి చెందిన రాజేశ్వర్ ఉదయం గ్రామ శివారులోని హైవే ప్రక్కన గల పంట పొలాలకు వెళ్లి వస్తుండగా మెట్‌పల్లి నుండి ఆర్మూర్ వైపు వెళ్తున్న బొలెరో టికప్ వాహనం ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. బొలెరో వాహనంలో 8 ఆవులు తీసుకెళ్తుండగా విపరీతమైన వేగంతో రావడం వల్ల అదుపు తప్పి రాజేశ్వర్ వాహనానికి ఢీ కొట్టిందని ఎస్సై రాము తెలిపారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి వాహనాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. శవాన్ని పోస్టుమార్టంకు తరలించామని తెలిపారు.కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా శెట్‌పల్లి సొసైటీ చైర్మన్‌లు ఇద్దరు రోడ్డు ప్రమాదంలోనే మృతిచెందడం జరిగింది. గతంలో శెట్‌పల్లికి చెందిన బద్దం శ్రీనివాస్‌రెడ్డి సొసైటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు పదవిలో ఉండగానే రోడ్డు ప్రమాదంలో మరణించాడు. రాజేశ్వర్ కూడా రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

బ్రేక్ ఫెయిల్‌తో చెరువులో దూసుకెళ్లిన కారు

● డ్రైవర్‌కు తప్పిన ప్రమాదం

ఆలూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలం కల్లడి గ్రామపరిధిలో గురువారం తెల్లవారు జామున బేక్ ఫేఇల్ కారణంగా కారు చెరువులోకి దూసుకెళ్లిన ఘటన జరిగింది. బోర్గాం గ్రామానికి చెందిన రాజారాం శ్రీనివాస్ (54) కల్లడి నుంచి బోర్గాం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఉదయం సుమారు 4గంటల సమయంలో కారు నియంత్రణ కోల్పోవడంతో నేరుగా చెరువులోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు శ్రీనివాస్ గాయపడకుండా సురక్షితంగా బయటపడ్డారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు.

కల్వర్టులో పడి మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

భిక్కనూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కల్వర్టులో పడి మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన భిక్కనూరు మండలకేంద్రంలో 44వ జాతీయరహదారిపై టోల్‌ప్లాజా సమీపంలో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా టోల్‌ప్లాజా సమీపంలో సంచరిస్తున్న మతిస్థిమితం లేని వ్యక్తి కల్వర్టులో ప్రమాదవశాత్తు పడి మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

గ్యాస్ సిలిండర్‌ల పట్టివేత

కామారెడ్డిటౌన్,ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని పలు టిఫీన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీ, హోటల్స్‌లో పౌరసరాఫరాల అధికారులు గురువారం తనిఖీలు చేపట్టామని జిల్లా సహాయ పౌరసరాఫరాల అధికారి స్వామి తెలిపారు. 53 గృహ సంబంధ గ్యాస్ సిలిండర్‌లను వాణిజ్య అవసరాలకు వాడుతున్నారని గుర్తించి జప్తుచేశారు. నిర్వహకులపై 6-ఏ కేసులు, ఎల్‌పీజీ కంట్రోల్ ఆర్డర్-2000 కింద నమోదుచేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులు గృహ సంబంధ గ్యాస్ సిలిండర్‌లను వాణిజ్య అవసరాలకు వాడకూడదని ఖచ్చితంగా వాణిజ్య సిలిండర్లనే వాడాలని తెలిపారు. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీటీలు సురేష్, కిష్టయ్య, ఖలీద్, ఖాజా షరిప్, తిరుపతిలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



పాఠశాలలో ఉట్టి కొడుతున్న గోపికలు కృష్ణుడు

ముప్కాల్/మెండోర/పెర్కిట్/భీమ్‌గల్ రూరల్/ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలను మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముప్కాల్ మండల కేంద్రంలోని న్యూహరిజన్ పాఠశాలలో, కేటీఎస్, బాల్కొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్, కటీఎస్ పాఠశాలలో చిన్నారులను కృష్ణుడు, గోపికల వేశదారణలో అలంకరించారు. కోలాటాలతో దాండియ నృత్యాలు చేస్తు ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్‌లు రత్నకర్, రామలక్ష్మి, సుబ్బారెడ్డి, నర్సింహారెడ్డి, ఈశ్వరిదేవి, శ్రీదేవి, భూదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మెండోరమండలంలో కృష్ణాష్టమి పురస్కరించుకుని పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెండోర బార్గవి విద్యాలయంలో, వెల్కటూర్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు కృష్ణుడి వేషదారణలో విద్యార్థినిలు గోపికల వేషధారణలో ఉట్టి తాడును లాగుతుంటే కృష్ణుడు ఉట్టిని కొట్టడం కోసం ఎగురుతూ పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌లు లక్కంపల్లి రాజేందర్, అజ్మత్, పాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ఆర్మూర్ పట్టణంలో గల నారాయణ పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ రజనీకుమారి తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణ అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం గోపాల్‌రెడ్డి, డీజీఎం వెంకట్‌రమణ, ఏజీఎం శివాజీ పాల్గొన్నారు. అదే విదంగా పట్టణంలోని ఆత్రేయ పాఠశాలలో కృష్ణాష్టమి సంబురాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మాదురి, విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణుడి జీవిత చరిత్రలు తెలియజేశారు. లిల్లిపుట్ పాఠశాలలో కరస్పాండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుడి వేశదారణలో నృత్యాలు చేశారు. జెంటిల్ కిట్స్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లత, అద్యాపకబృందం పాల్గొన్నారు.భీమ్‌గల్ రూరల్ మండలంలోని బాబాపూర్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షఫీ, ప్రధానోపాధ్యాయుడు రధాకృష్ణనాయర్, మేనేజింగ్ డైరెక్టర్ సనా, ఉపాధ్యాయుల బృందంపాల్గొన్నారు. ఆర్మూర్‌టౌన్‌లోని మహాలక్ష్మీ కాలనీలో స్మైల్ దస్కూల్ పాఠశాలలో చిన్నారులు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాధ కృష్ణ వేషదారణతో అందరిని అలరించారు. ఏర్పాటు చేసిన ఉట్టిని కృష్ణుని వేషదారణలో ఉన్న చిన్నారులు ఉట్టిని పగులగొట్టారు.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ షబాన గౌహర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



కల్దుర్కిలో తిరంగ ర్యాలీ దృశ్యం

బోధన్/నవీపేట/ఎడపల్లి,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): బీజేపీ బోధన్ మండల శాఖ ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోకన్వీనర్ కందగట్ల రాంచందర్, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కల్దుర్కి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా హర్ ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి జీలకర్ర ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి రాజన్న, ఉప సర్పంచ్ న్యాలం శ్రీనివాస్‌లతో శక్తి కేంద్రం ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నవీపేటమండల కేంద్రంలో గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై విద్యార్థులు, యువకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని తట్టికోటతో పాటు పలు వార్డులలో బీజేపీ మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్ ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటిపైన జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జొరిగ్గల రవీందర్, గంగుల మారుతి, అడెపు రాజు, లోల రాకేష్, లోల రాహుల్ తదితరులున్నారు.ఎడపల్లిలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని హర్ ఘర్ తిరంగా జిల్లా కో కన్వీనర్ కందగట్ల రాంచందర్ అన్నారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలో శివాజీ చౌక్ నుండి మంగల్‌పాడ్ చౌరస్తా వరకు మండల బీజేవైఎం ఆధ్వర్యంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా-ఘర్ ఘర్ తిరంగాలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో మండల బీజేవైఎం అధ్యక్షులు మోస్రా సాయి, బీజేపి నాయకులు బట్టు రాజు, రాకేష్, సాయి చంద్ర, కంజర్ ప్రదీప్ కుమార్, అరుణ్ కట్కం, శివ చైతన్య, ద్యాకం సాయిలు, ప్యాట గంగాధర్, నిషాంత్ యాదవ్, బీజేపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు

పోక్సో కేసులో ఒకరి 20 సంవత్సరాల జైలు

● 70 వేల జరిమానా - ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డిటౌన్,ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి):పోక్సోకేసులో నేరస్తునికి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 70 వేల జరిమానాను న్యాయమూర్తి విధించినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. కొల్లూరు 2021 నవంబరు 4 న 12 సంవత్సరాల పాపను వరుసగా అన్న అయిన కొల్లూరు గ్రామానికి చెందిన కల్లూరి మహేష్ షాపుకు తీసుకెళ్తానని నమ్మించి బాధిత బాలికపై లైంగిక దాడి చేశాడని తెలిపారు. ఈ విషయం ఎవరికైన చెబితే చంపేస్తానని భయపెట్టాడు. ఆ తర్వాత మరోసారి కూడా ఇంటికి రావాలని బలవంతంగా చేయగా పాప వాళ్ల తల్లిదండ్రులకు జరిగిన సంఘటనను వివరించింది. దీంతో బాన్సువాడ పట్టణ పోలీసుస్టేషన్‌లో పాప తల్లిదండ్రులుఫిర్యాదుచేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. బాధితురాలితో పాటు ఇంటివారిని, చుట్టుపక్కల వారిని విచారించి నేరస్తుడైన కల్లురిమహేష్‌ను అరెస్టుచేశామని తెలిపారు. అన్ని రకాల సాక్ష్యదారాలు సేకరించి ఫోక్సోచట్టం కింద కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరుచగా జిల్లా న్యాయాధికారి వీఆర్‌ఆర్ వరప్రసాద్ నిందితునికి గురువారం 20సంవత్సరాల కఠిన కారాగార జైలుశిక్ష, రూ.70 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.కేసును విచారణచేసిన అప్పటి ఎస్‌హెచ్‌ఓ మహేందర్‌రెడ్డి, పీపీ శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుతం ఎస్‌హెచ్‌వో అశోక్‌కోర్టులైజనింగ్ ఆఫీసర్ ఎస్సైరాజయ్యఏఎస్సై రామేశ్వర్‌రెడ్డి,కోర్టుకానిస్టేబుల్ సాయిలును ఎస్పీఅభినందించారు.

గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

వేల్పూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గణేష్ మండల నిర్వహకులు సుప్రీకోర్టు సూచించిన నిబంధనలు తప్పకుండా పాటిస్తు శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్సై సంజీవ్ సూచించారు. గురువారం వేల్పూర్ రైతు వేదిక భవనంలో మండల గ్రామాల గణేష్ మండపాల నిర్వహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. గణేష్ మండపాలకు అమర్చిన విద్యుత్ తీగెలు వెరు ముట్టుకోకుండా జాగ్రత్త పడుతూ షార్టుసర్క్యూట్ రాకుండా వైర్ కనెక్షన్‌లు సరిగా అమర్చే విధంగా చూసుకోవాలన్నారు.నిమజ్జనం ఊరేగింపులో ఎవరు కూడా కర్రలు, తాల్వార్లు, కత్తులు మారణాయుదాలు కలిగి ఉండరాదని ఎస్సై సూచించారు

నాగన్‌పల్లిలో మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన

బోధన్,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని నాగన్‌పల్లి గ్రామంలో మహాలక్ష్మీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బేగరి సాయిరెడ్డి, గంగాధర్, రవి, కొండపల్లి శంకర్, మంత్రి సాయిలు,నరేష్, కార్తీక్, కొండపల్లి నగేష్, చిన్నగంగాధర్, సురేష్ పాల్గొన్నారు.

బట్టాపూర్ తండాలో ఘనంగా తీజ్ పండుగ



తీజ్ వేడుకలో పాల్గొన్న ఎస్సై

ఏర్గట్ల, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): గిరిజనుల గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు తీజ్ పండగ ప్రతీకగా నిలుస్తుందని, గిరిజనుల ఆచారాలు, పండుగలు ప్రత్యేకంగా ఉంటాయని ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని బట్టాపూర్ తండాలో జరిగిన తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీజ్ వేడుకలో పాల్గొనడం పట్ల ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై లక్ష్మణ్ నాయక్, సిబ్బంది, బంజార సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

బాల్కొండ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌కు పదోన్నతి

ముప్కాల్ , ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న వేణు ప్రసాద్‌కు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. ఎకానమిక్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న ఆయన పదోన్నతి పొందారు. గురువారం అధ్యాపకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజియోద్దిన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఏర్గట్ల, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గడ్డం అశోక్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 35వేల చెక్కు మంజూరీ కాగా గురువారం పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కామని గణేష్, కాంగ్రెస్ నాయకులు అట్టి చెక్కును అందజేశారు. . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల యాత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దండెవోయిన సాయి కుమార్,గణేష్‌లు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లోనే కోర్టు ఏర్పాటు చేయాలి

మోర్తాడ్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మోర్తాడ్‌లో నూతనంగా కోర్టు ఏర్పాటు చేయాలని పలు మండలాలకు చెందిన ప్రజలు కక్షిదారులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో నూతనంగా కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున, భీమ్‌గల్‌లో కోర్టు ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమాన్ని తెలంగాణ హైకోర్టు చేపట్టబోతుందని తెలిసి మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, వేల్పూర్ మండలాలకు చెందిన ప్రజలు కక్షిదారులు మోర్తాడ్‌లోనే కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

బిల్యానాయక్ తండాలో ఉచిత వైద్యశిబిరం

కమ్మర్‌పల్లి, ఆగస్టు 14: (ఆంధ్రజ్యోతి) మండలంలోని అమీర్‌నగర్ గ్రామపంచాయితీ పరిదిలోని బిల్యానాయక్ గిరిజన తాండాలో గురువారం చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అద్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తిరణ అధికారి సత్యనారాయణ, ఏఎన్ఎం అమృత, అశావర్కర్‌లు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17న జరిగే సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా గౌడ యువ సేన సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గౌడ కులానికి చెందిన సంఘాలు, రాజకీయ నాయకులు, యువత ఈనెల 17న పెద్ద ఎత్తున పెర్కిట్‌లో నిర్వహించే సమావేశానికి హాజరవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షులు అన్నాగౌడ్, నవీన్‌గౌడ్, సునీల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దేగాం శ్రీకాంత్‌గౌడ్, హరీష్ గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, చరణ్‌గౌడ్, కిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

టీఎల్‌ఎం మేళా బోధన సామగ్రి ప్రదర్శన

డొంకేశ్వర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): టీఎల్‌ఎం మేళ ద్వారా విద్యార్థులకు బోధనను అర్థమయ్యే విదంగా బోధించడానికి ఉపయోగ పడుతుందని డొంకేశ్వర మండల ఎంఈవో రామకృష్ణ అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలోని ప్రైమరి ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి మేలను నిర్వహించారు. దీనిలో 13 ప్రైమరి పాఠశాలల ఉపాధ్యాయులు హజరయ్యారు. ఇందులో 50 టీఎల్‌ఎం బోధన సామగ్రిని ప్రదర్శించారు. తెలుగు, ఇంగ్లీష్, గణిత, పరిసరాల విజ్ఞానం, సంబందించిన సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రాజెక్టు తయారు చేసి ప్రాక్టికల్‌గా ఆయా సబ్జెక్టుల వారిగా బోధనను వివరించారు. ఇందులో నుండి 10 టీఎల్‌ఎం ప్రాజెక్టులను ఎంపిక చేసి జిల్లాకు పంపిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్‌కిషన్, తహసీల్దార్ నరేష్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మీ ప్రసాద్, హెచ్‌ఎం సురేష్‌కుమార్, పీఆర్టీయూ మండలఅధ్యక్షుడు రాజేశ్వర్,పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ఆర్మూర్‌టౌన్ , ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి ఆటల పోటీలను ప్రారంభించి విద్యార్థులతో కరచలనం చేసిన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సాయిబాబాగౌడ్, కాంగ్రెస్ నాయకులు తవ్వన్న, విజయ్ అగర్వాల్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న దృశ్యం

సాలూర,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. గురువారం సాలూర మండలంలోని హున్స ప్రభుత్వ పాఠశాలలో 8లక్షల రూపాయలతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25సంవత్సరంలో హున్స ప్రభుత్వ పాఠశాలకు మరుగుదొడ్ల నిర్మాణానికి 8లక్షల రూపాయలను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంజూరు చేశారని, నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించడంతో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, సొసైటీ చైర్మన్ మందర్నా రవి, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నా రవి, వై.నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామపెద్దలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు చక్రవర్తి, శ్రీనివాస్ రాజు, సత్యనారాయణ, ఆదినారాయణ రెడ్డి, ఇల్తెపు శంకర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల కోసం ఉద్యమించాలి

బోధన్,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ఉద్యమించాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున అన్నారు. గురువారం బోధన్ డివిజన్ పరిధిలోని వివిధ విద్యార్థి సంఘాల నుంచి ఏఐఎఫ్‌డీఎస్‌లో భారీగా చేరడంతో వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలిక విభాగం కన్వీనర్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి జబ్బర్, బోధన్ డివిజన్ కన్వీనర్ ఎండీ మొసిన్‌లతో తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

నందిపేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకం అమలు హామీని వెంటనే అమలు చేయాలని గురువారం నందిపేట మండలంలోని ఉమ్మెడ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దశరత్, కిషన్, ప్రకాష్, విఠల్, నషీర్ బాయ్, నవీన్, మల్లయ్య, సుమన్, మహిళలు తధితరులు ఉన్నారు.

విద్యుత్ శాఖ రైతు పొలంబాట

ఎడపల్లి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండల కేంద్రంలోని ఎడపల్లి గ్రామ శివారులోని పంట పొలాలలో గురువారం విద్యుత్ శాఖ అద్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పొలంబాట కార్యక్రమం ద్వారా రైతుల పొలాలలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ కిషోర్ రెడ్డి, లైన్ ఇన్స్‌పెక్టర్‌లు సత్యనారాయణ, లైన్‌మెన్‌లు పవన్, సాయిబాబా, గణేష్, నరేష్, విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

గామ దేవతల ప్రతిష్ఠాపన

డొంకేశ్వర్ , ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): అత్యంత భక్తి శ్రద్దలతో డొంకేశ్వర్ మండలం తొండాకూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో గ్రామ దేవతల ప్రతిష్ఠాపన కార్యక్రమం రెండు రోజుల నుంచి కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవన్న, మాజీ ఉపసర్పంచ్ రాజేందర్, గ్రామాభివృద్ది కమిటి, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్



విద్యార్థినులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

ఆర్మూర్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్‌లోని కేజీబీవీ పాఠ శాలను గురువారం ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాతోపాటు మున్సిపల్ కమిషనర్‌రాజు సందర్శించారు. కేజీబీవీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కావేరి ఈ నెల 11వ తేదీన అర్ధరాత్రి భవనం పై నుంచి కిందపడి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. విద్యార్థిని మృతి ఘటనపై సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా ప్రత్యేకాధికారిణి గంగమణి,ఉపాధ్యాయులను, విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినిలతో వేరువేరుగా మాట్లాడిన సబ్ కలెక్టర్ విద్యార్థిని మృతికి గల కారణాలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోతుల బెడద ఎక్కువగా ఉందని అర్ధరాత్రి వాష్‌రూం కు వెళ్లిన కావేరి కోతులను చూసి భయపడి భవనంపై నుంచి దూకిందని విద్యార్థినిలు సబ్ కలెక్టర్‌కు సూచించారు. విద్యార్థిని మృతిచెందిన స్థలాన్ని ఎక్కడ నుంచి పడింది, ఎలా జరిగింది అన్న విషయాలను రిశీలించారు. కోతుల బెడద నివారణకు డ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలని ప్రత్యేకాధికారిణికి సూచించారు.

గ్రంథాలయ అదనపు గదుల నిర్మాణం పరిశీలన



అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న రాజిరెడ్డి

నవీపేట,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సుమారు 30లక్షల రూపాలయ వ్యయంతో నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి పరిశీలించారు. పనులను వేగవంతంగా జరిగే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.గ్రంథాలయ ఆవరణలో నూతనంగా వేసిన బోరు మోటారును పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు పాఠకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు సందీప్ తదితరులున్నారు.

దుకాణదారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



దుకాణసముదాయాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

బోధన్,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): దుకాణదారులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ అన్నారు. బుధవారం సాయంత్రం విధుల్లోకి చేరిన ఆయన గురువారం పట్టణంలో పర్యటించారు. పరిశుభ్రతపై పట్టణంలోని పలు దుకాణాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు టీస్టాల్‌లను వ్యాపార సముదాయాలను పరిశీలించారు. దుకాణదారులు, వ్యాపారస్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ గణేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు. శిథిలావస్థ ఇళ్లలో ఉన్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వర్షాలలో అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలన్నారు. నీరు నిలిచి ఉండే ప్రాంతాలలో జాగ్రత్తలు వహించాలన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ఆర్మూర్‌టౌన్,ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిజడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి ఆటల పోటీలను ప్రారంభించి విద్యార్థులతో కరచలనం చేసిన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సాయిబాబాగౌడ్,కాంగ్రెస్ నాయకులు తవ్వన్న, విజయ్ అగర్వాల్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

అగ్నిమాపక ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

భీమ్‌గల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): వాతావరణ శాఖ తెలిపిన ప్రకారం భారీ వర్షాలు, వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ ప్రాంతంలో మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, ఎంపీడీవో సంతోష్ కుమార్, కమీషనర్ గోపు గంగాధర్, ఎస్సై సందీప్, డాక్టర్ అజయ్ పవర్, మున్సిపల్ మేనేజర్ నరేందర్, సిబ్బంది రాజేందర్, అగ్నిమాపక సిబ్బంది, తదితరులున్నారు.

మట్టి గణపతుల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలి

మోర్తాడ్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయంలోని కళ్యాణ మండపంలో గురువారం మట్టి గణపతి వల్ల కలిగే లాభాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.

మంజీరా ఒడ్డున మాక్ డ్రిల్

- పాణాలు కాపాడుకునే విధానంపై ప్రజలకు అవగాహన
- అగ్నిమాపక, పోలీసు మునిసిపాలిటీ, మత్స్యశాఖ సంయుక్త కార్యక్రమం



మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్‌సిబ్బంది

సాలూర,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): వరదకు గురయ్యే సమయంలో ఏ విధంగా ప్రాణాలను కాపాడుకోవాలి అనే విధానాలను ప్రదర్శిస్తూ గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీస్, మున్సిపాలిటీ, మత్స్యశాఖ సంయుక్తంగా మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాలూర మండల కేంద్రంలోని మంజీరా నది ఒడ్డున మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ముంపు ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తున్న ప్రజానీకం ముందస్తు జాగ్రత్తలు ఎలా వహించాలి వరదలో మునిగిపోతున్న క్రమంలో ఏ విధంగా ప్రాణాలను కాపాడుకోవాలన్న విషయాలను అధికారులు ప్రజలకు వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నీటిలో మునగకుండా నీటిపైకి తేలియాడేందుకు ధరించాల్సిన సామగ్రిని ఇంట్లో సమకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ, పోలీసు సిబ్బంది, మత్స్య సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- బోధన్ డీఎల్‌పీవో నాగరాజు



ఎంపీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో నాగరాజు

కోటగిరి,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్న సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని బోధన్ డీఎల్‌పీవో నాగరాజు సూచించారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో గురువారం డీఎల్‌పీవో పర్యటించారు. పొతంగల్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో భారీ వర్షాలకు డ్రైనేజీలు బ్లాక్ లేకుండా చూడాలని సూచించారు. అనంతరం కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై పలు సూచనలు చేశారు. గ్రామాలలో మురికి నీరు నిల్వలేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్యదర్శులు స్థానికంగా ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట కోటగిరి, పొతంగల్ ఎంపీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, చందర్ తదితరులున్నారు.





ఆర్మూర్‌లో గణేష్ ఉత్సవాలకు సిద్ధమైన వినాయక విగ్రహాలు

ముస్తాబవుతున్న వినాయక విగ్రహాలు

- గణనాథుల తయారీలో రాజస్థాన్ కళాకారులు

ఆర్మూర్, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): మరో 12 రోజుల్లో రానున్న వినాయక చవితి పర్వదినానికి వినాయక విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. విగ్రహాల తయరీలో కార్మికులు నిమగ్నమయ్యారు. గణపతి విగ్రహాలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. గణేష్ మండళ్ల నిర్వాహకులు వినాయక విగ్రహాలను చూస్తు తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేయడానికి అడ్వాన్స్ ఇచ్చి బుక్ చేసుకుంటున్నారు. గణపతి విగ్రహాల తయారీలో రాజస్థాన్‌కు చెందిన కళాకారులు సిద్ధహస్తులు. ఆరు నెలల ముందు నుంచే విగ్రహాల తయారీలో నిమగ్నమవుతారు. ఆర్మూర్ పట్టణంలోనే సుమారు 20కి పైగా వినాయక ప్రతిమల తయారీదారులు ఉన్నారు. ఆర్మూర్, నిజామాబాద్ పట్టణాల్లో 12ఫీట్ల ఎత్తు వరకే వినాయకులను తయారు చేస్తుంటారు. రెండు వందల నుంచి 30వేల రూపాయల వరకు గణనాథుల ధరలు ఉన్నాయి.

పెరిగిన పోటీ.. తగ్గిన గిరాకీ

వినాయక ప్రతిమల తయారీదారులు ఎక్కువ కావడంతో గిరాకీలపై ప్రభావం పడింది. దీంతో లాభాలు క్షీణిస్తున్నాయని విగ్రహాల తయారీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం చాలా వరకు వినాయక ప్రతిమలు మిగిలిపోయాయని, దాని వల్ల తమకు నష్టమే మిగులుతోందని వారంటున్నారు.

లాభాలు రావడంలేదు..

: రాజు, విగ్రహాల తయారీదారుడు

ఐదేళ్ల నుంచి వినాయక ప్రతిమలను తయారు చేయిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో లాభాలు రావడంలేదు. ఖర్చులు అధికంగా కావడం, ముడిసరుకుల ధరలు, ఆచ్చుల అద్దె, తదితర వాటికి డబ్బులు అధికంగానే చెల్లించాల్సి వస్తోంది. గత సంవత్సరం వినాయక ప్రతిమలు పూర్తిస్థాయిలో అమ్మకాలు జరగక కొన్ని మిగిలిపోవడంతో నష్టాలే మిగిలాయి. పోటీ ఎక్కువ కావడంతో గిరాకిలు తగ్గాయి. ఈ సంవత్సరం పరిస్థితులు బాగుండి ఎంత కొంత లాభాలు వస్తాయని ఆశిస్తున్నాం.

మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- రూ. కోటి విలువైన అభివృద్ధి పనుల ప్రారంభ
- అర్గుల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

జక్రాన్‌పల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వారి అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అర్గుల్ గ్రామంలో సుమారు రూ.కోటితో నిర్మించిన సీసీ రోడ్లు, ఎరువుల గోదాం, ఇతర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ సాధన ఉద్యమంలో మహిళలు నడుం బిగించి పోరాడితేనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చాకలి ఐలమ్మ పేరును యూనివర్సిటీకి పెట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసి బస్సులలో ఇప్పటి వరకు ఉచిత ప్రయాణం చేశారన్నారు. కోటి మంది మహిళలకు వడ్డీలేని రుణాలను ఇస్తున్నామన్నారు. మహిళలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం రూ.రెండు లక్షల బీమా ఇస్తున్నామన్నారు. రైతులకు సకాలంలో ఎరువులను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పార్టీల విబేదాలు లేకుండా అన్ని వర్గాల పేద ప్రజలకు పథకాలు అందిస్తున్నామన్నారు. దేశంలోని 15 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని ఆ రాష్ట్రాల్లో తెలంగాణ లో అమలవుతున్న పథకాలను ఆ రాష్ట్రాలలో బీజేపీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఢిల్లీలో మహాధర్నా

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో మహాధర్నా చేపట్టినప్పటికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం లేదన్నారు. బీజేపీ బీసీలను పట్టించుకోవడలం లేదన్నారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదన్నారు. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు రాష్ట ప్రభుత్వం ఇచ్చి తీరుతుందన్నారు. అర్గుల్ గ్రామమంటే ప్రత్యేకత ఉందని మాజీ ఆర్థిక శాఖ మంత్రి అర్గుల్ రాజారాం ఊరుపేరు రాష్ట్రంలో దేశంలోనే పేరుగాంచిందన్నారు. అర్గుల్ గ్రామాభివృద్ధికి అధిక నిధులు ఇచ్చి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రజక సంఘం భవనం చుట్టు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ ఎం. సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ గోర్త పద్మ, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు అనిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరాం జిల్లా అధ్యక్షుడు గోర్త రాజేందర్, పింగిల్ విండోల చైర్మన్‌లు ఆర్మూర్ గంగారెడ్డి, కాటిపల్లి నర్సారెడ్డి, నాగుల శ్రీనివాస్, చాకలి ఐలమ్మ మునిమనవరాలు చాకలి శ్వేత ఐలమ్మ, రజక సంఘం నాయకులు సాగర్, గంగాధర్, ఐలమ్మ విగ్రహ దాత శంకర్, విడిసి చైర్మన్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

అమానుషం..

- కన్న కూతురిపై తండ్రి లైంగికదాడి యత్నం
- ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూపించి ఘాతుకం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవీపేట, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాలోని నవీపేట మండలంలోని ఓ గ్రామంలో కన్న కూతురిపై తండ్రి లైంగిక దాడికి ప్రయత్నించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. తండ్రి ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండగా తల్లి కూలీ పని చేస్తుంటుంది. ఈ కుటుంబం నిజామాబాద్‌లో ఉంటుండగా ఇటీవలనే సొంత గ్రామానికి వచ్చారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమార్తె 5వ తరగతి, చిన్న కుమార్తె 4వ తరగతి చదువుతున్నారు. ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తి మద్యానికి బానిసై కొంత కాలంగా 11 సంవత్సరాల వయస్సున్న పెద్ద కూతురుతో అసభ్యంగా ప్రవర్తించడం ప్రారంభించాడు. తల్లి ఇంట్లో లేనిసమయంలో పలుమార్లు ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూపించి లైంగికదాడికి ప్రయత్నించాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. కాగా రాఖీ పండుగ సందర్భంగా తల్లి పుట్టింటికి వెళ్లి వస్తాయని, కూతురును ఇంటి దగ్గరే ఉండమని చెప్పింది. వెంటనే ఆ బాలిక.. తల్లి లేని సమయంలో తండ్రి చేస్తున్న వికృత చేష్టల గురించి చెప్పి బోరున ఏడ్చింది. తనను వదిలి ఎక్కడికి వెళ్లవద్దని కోరింది. దీంతో తల్లి ఈ విషయాన్ని బంధువులతో చెప్పి భర్తను నిలదీసింది. ఈ విషయంపై గురువారం గ్రామంలో పంచాయతీ నిర్వహించి గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు పరారీలో ఉండగా.. పోలీసులు బాలికను, ఆమెతల్లిని నిజామాబాద్ తరలించినట్లు తెలిసింది.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న రైల్వే పోలీసులు

సుభాష్‌నగర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైల్వే ఎస్సై సాయరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో గురువారం ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల వలలో మోసపోతున్నవారు విద్యావంతులే అన్నారు. విద్యావంతులు సైబర్ మోసాలకు గురికావడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్‌వెస్టిమెంట్ ఫ్రార్డ్, బెట్టింగ్, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల బలహీనతల ఆధారంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని అన్నారు. మారుతున్న టెక్నాలజీని అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీస్ సిబ్బంది, ఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హామీలను అమలు చేయాలి

- వచ్చే నెల 3న బోధన్‌కు మందకృష్ణ మాదిగ రాక
- వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ



సమావేశంలో మాట్లాడుతున్న సుజాత సూర్యవంశీ

బోధన్,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ అన్నారు. ఈ నెల 23న ఉదయం 11గంటలకు బోధన్ పట్టణానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నారని, అన్ని మండలాల నుండి వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్సింగారి భూమయ్య మాదిగలతో నాయకులు పద్మ, పోశెట్టి, అబ్బయ్య, రవికుమార్, శేఖర్ పాల్గొన్నారు.

కాలనీవాసులకు పట్టాలు ఇవ్వాలి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): 20 సంవత్సరాలుగా నగరంలోని దొడ్డికొమురయ్య కాలనీలో నివసిస్తున్న పేద కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం నగర కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొడ్డికొమురయ్య కాలనీలో 20 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారిపై ఫారెస్టు అధికారులు ఇండ్లు కట్టుకోవద్దని ఇందిరమ్మ ఇళ్ల పనులను నిలిపివేశారని అన్నారు.



బీసీ కమిషనర్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్

బీసీ కమిషన్ చైర్మన్‌కు స్వాగతం

నిజామాబాద్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోత ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ గురువారం రాత్రి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద ఆయనను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఇతర అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. చైర్మన్ కు స్వాగతం పలికిన వారిలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై మురిసిన మువ్వన్నెల జెండా

మెండోరా, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అందంగా ముస్తాబైంది. మువ్వన్నెల జెండాతో ప్రాజెక్ట్ వరద గేట్లు మురిసిపోతోంది. ప్రాజెక్టు అధికారులు జెండా రంగులతో కాంతివంతమైన లైట్లు ఏర్పాటు చేసి జాతీయ జెండా రంగులు వచ్చేలా ఏర్పాటు చేశారు. దీంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అందాలు 44 వ జాతీయ రహదారి హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళుతున్న వాహన దారులు గోదావరి నది సాన్ వంతెన వద్ద వాహనాలు నిలిపి జాతీయ జెండాను తమ ఫోన్‌లలో బంధిస్తూ సందడి చేశారు

సమస్యలను పరిష్కరించాలి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆశావర్కర్లు సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్‌జహాన్, స్వప్న, శోభ, కవిత, పద్మ, లలిత, సుమలత, అనిషాబేగం, అనిఫా, లావణ్య, సునీత, తదితరులు పాల్గొన్నారు

మహాత్ముడి స్ఫూర్తితో 'గాంధీనగర్'



- ఆజాదీ తర్వాత ఏర్పడిన గ్రామం

నవీపేట,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): దేశానికి స్వాతంత్ర్యాన్ని సిద్ధంపజేసిన మహత్మ గాంధీ పేరుతో మండలంలోని గాంధీనగర్‌గా గ్రామం ఏర్పడింది. దేశానికి స్వాతంత్ర వచ్చిన కొద్ది మాసాలలోనే గాంధీనగర్ గ్రామం ఏర్పడిందని స్థానికులు పేర్కొన్నారు. గతంలో జన్నేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో హమ్లేట్ గ్రామంలో గాంధీనగర్ ఉండగా 2019సంవత్సరంలో గాంధీనగర్ నూతనంగా గ్రామ పంచాయతీగా ఏర్పడింది. గ్రామంలో సుమారు వెయ్యి వరకు జనాభా ఉండగా 90శాతం జనాభా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. గాంధీనగర్ గ్రామం ఏర్పడినప్పుడు గ్రామ కూడలిలో మహీత్మ గాంధీ కూర్చుండి ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయగా అది ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉండడం విశేషం.

78సంవత్సరాల క్రితం గాంధీనగర్ గ్రామం ఏర్పడింది

: ఎల్‌వీ రమణరెడ్డి, రైతు గాంధీనగర్



గాంధీనగర్ గ్రామంలో సుమారు 78సంవత్సరాల క్రితం ఏర్పడింది. నాకు ఇప్పుడు 75ఏళ్ల వయసు ఉండగా తాను పుట్టక ముందే గ్రామం ఏర్పడిందని పెద్దలు చెప్పారు. దేశానికి స్వాతంత్రాన్ని సంపాదించిన మహత్మ గాంధీని స్ఫూర్తిగా తీసుకుని తమ గ్రామానికి గాంధీనగర్‌గా పెద్దలు నామకరణం చేశారు. మహత్మ గాంధీ పేరుతో మా గ్రామం కొనసాగడం మాకు గర్వంగా ఉంది.

కోరుట్ల కళాకారుడు చెక్కిన 'బాపూ విగ్రహం'



విగ్రహ ప్రతిష్ఠాపనతో మారిన కాలనీ పేరు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 14: (ఆంధ్రజ్యోతి) మండల కేంద్రం శివారులో మహాత్ముడి పేర 1987లో గాంధీనగర్ కాలని ఏర్పడింది. కోరుట్లకు చెందిన శిల్పకళాకారుడు కమ్మర్‌పల్లిలోని ఉప్లూర్‌వెళ్లే దారిపక్కన అద్దెఇంట్లో మహనీయుల, దేవతల, వివిద పార్టీల నాయకులు విగ్రహాలను తయారుచేసి విక్రయించేవాడు అయితే వ్యాపారం(విక్రయాలు) అంతంత మాత్రంగానే సాగడంతో కళాకారుడు బిచానా ఎత్తేశాడు. అయితే ఆసమయంలో అతాను తయారుచేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని అక్కడేవదిలేశాడు. నిరాధరణకు గురవుతున్న మహాత్ముడి విగ్రహాన్ని గ్రామశివారులో క్రషర్ మిషన్‌లో పని చేసే వడ్డర కార్మికులు నివాసముండే కొందరు తమకాలనికి మహాత్ముడి విగ్రహాన్ని తరలించి గద్దె నిర్మించి ప్రతిష్ఠించుకున్నారు. కాగా, అదేసమయంలో 1987 గాంధీనగర్ రెండవ వీధి సినిమా విడుదల కావడంతో ఈ వడ్డర కాలనీని గాంధీనగర్‌గా పిలవడం ప్రారంభించారు. ప్రస్తుతం కాలనీలో సుమారు మూడువందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. మహాత్మగాంధి జయంతి వర్ధంతిలకు కాలనీవాసుతో పాటు వివిధపార్టీల నాయకులు మహాత్ముడి విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పిస్తారు.

ఇంటింటికీ జాతీయ జెండాల పంపిణీ

- జాతీయ సమైక్యతకోసమే హర్‌ఘర్ తిరంగా



జాతీయ జెండా పంపిణీ చేస్తున్న దృశ్యం

కోటగిరి,ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): కోటగిరి, పొతంగల్ మండలాల్లో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు భజరంగ్ హన్మాండ్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుల, మతాలకు అతీతంగా ప్రతి ఇంటిపైన జాతీయ జెండాలను ఎగురవేయాలన్నారు. .జాతీయ సమైక్యతను చాటేందుకు కేంద్ర ప్రభుత్వం హర్‌ఘర్ తిరంగ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దేశంలో జీవిస్తున్న ప్రతి వ్యక్తి జాతీయ భావాన్ని కలిగిఉండడంతో పాటు జాతీయ జెండా, దేశం పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్, వెంకటేష్, వెంకటి పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులపై ఫోకస్

- చదువుపై ప్రత్యేక దృష్టిసారించాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్
- గురుకుల పాఠశాల తనిఖీ



విద్యార్థుల నోటు బుక్కులను పరిశీలిస్తున్న డీఈవో

ఎడపల్లి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, విద్యార్థులకు మంచి విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. గురువారం ఎడపల్లి గ్రామ శివారులోని గురుకుల బాలికల పాఠశాల/కళాశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ పాఠశాలలోని పరిసరాలను, పాఠశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన ఒకేషనల్ కోర్సు గదిని, కోర్సుకు ఉపయోగపడే పరికరాలను, వంట సామాను భద్రపరుచు గదిని పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును, విద్యార్థుల నోటు బుక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు మంచి విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అంతకు ముందు అంబం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు షూస్, క్రీడా దుస్తులు, చిన్న పిల్లల కుర్చీలు, ఐడీ కార్డులతోపాటు టై, బెల్టులను అందజేశారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి శివలింగాలప్ప, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్

పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధుల మంజూరు

మద్నూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా పంచాయతీల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు మద్నూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పరమేష్ పటేల్ అన్నారు. డోంగ్లి మండలంలోని మల్లాపూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం గ్రామస్థులతో కలిసి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు రూ.20లక్షలు మల్లాపూర్ పంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు.

మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ ఆపరేషన్లు

మద్నూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో గురువారం నుంచి సాధారణ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ ఆనంద్ జాదవ్ తెలిపారు. అన్ని రోగాలకు వైద్యులు ఉన్నట్లు వెల్లడించారు. రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స చేసుకోవాలన్నారు. అదే విధంగా సాధారణ ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు డాక్టర్ కపిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఆపత్కాలంలో అండగా సీఎంఆర్ఎఫ్



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

మద్నూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : పేదల వైద్య చికిత్స కోసం అందించేందుకు సీఎం సహాయం అనేది ఎంతో దోహదపడుతుందని మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరాస్ సాయిలు అన్నారు. గురువారం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ్ పటేల్, నాయకులు కుషాల్, అమూల్, రాజు, రమేష్, హనుమాన్లు స్వామి, బండి హనుమాన్లు, తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి



మొక్కను నాటుతున్న ప్రిన్సిపాల్ మాధవరావు

నసురుల్లాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): వన మహోత్సవంలో పాల్గొని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవరావ్ అన్నారు. నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాదు దాన్ని సంరక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నెమలి సాయి ఆలయంలో పూజలు

నసురుల్లాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెమలి ఆలయంలో గురువారం భక్తులు సాయి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ నెమలి సాయి ఆలయం మినీ షిరిడీగా అవతరించిందన్నారు. అనంతరం అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎరువుల గోదాం ప్రారంభం



బుడిమి సొసైటీలో గోదాంను ప్రారంభిస్తున్న పోచారం

బాన్సువాడ రూరల్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): బాన్సువాడలోని బుడిమి సొసైటీ పరిధిలోని బుడిమి గ్రామంలో రూ. 26.50లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదాంను గురువారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగుల గంగారాం, వైస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, ఎజాస్, నాందేవ్, కుమ్మరి రాజు, రవీందర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేట్‌కు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి



అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

దోమకొండ, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యంపేట గ్రామానికి రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గ్రామానికి చెందిన అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు గురువారం అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్యంపేట గ్రామానికి రానున్న సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఒట్టెంకి బాల్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మడి రాజు, నాయకులు సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో బీఆర్ఎస్ నాయకుల చేరిక



టీడీపీలో చేరుతున్న దృశ్యం

లింగంపేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): లింగంపేట్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తిరుపతితో పాటుగా పలువురు గురువారం టీడీపీ మండల అధ్యక్షుడు భీంరావ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా భీంరావ్ మాట్లాడుతూ టీడీపీకి పునర్ వైభవం తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్‌శర్మ, నాయకులు రాంపల్లి నాణ్యానాయక్, కమ్మరి కృష్ణ, తిరుమల కిషన్ పాల్గొన్నారు.

వడ్లం తండాలో పశు వైద్య శిబిరం



ఆవులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్ద దేవీసింగ్ తండా పరిధిలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఇటీవల కాలంలో ఆవులకు, దూడలకు లంపిస్కిన్ వ్యాపిస్తుడటంతో ఎల్ఎస్‌డి వ్యాక్సిన్ వేశారు. తండా పరిధిలో గల 145 ఆవులకు ఎల్ఎస్‌డి వ్యాక్సిన్ వేశారు. దీంతో పాటుగానే 25 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. జిల్లా వ్యాప్తంగా లంపిస్కిన్ వ్యాధి వ్యాపిస్తుండటంతో ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్ వేశారు. ఈ కారక్రమంలో పశు వైద్య సిబ్బంది సురేష్, గోపాల మిత్ర గౌస్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరులో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం



భిక్కనూరులో కురుస్తున్న వర్షం

భిక్కనూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల్లో గురువారం మధ్యాహ్నం నుండి మోస్తారుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దింతో మండలంలోని వాగులు, వంకలు పారుతుండగా చెరువు, కుంటల్లోకి నీరు వచ్చి చేరుతుంది. అధికారుల సూచనల మేరకు ఉదయం నుండే ప్రజలు ఇళ్లకే పరిమితం కాగా అత్యవసరమైతే తప్పా బయటకు రాలేదు. మండల అధికారులు శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మండలంలోని రామేశ్వర్‌పల్లి డబుల్ బెడ్ రూం ఇళ్లలోకి నీరు వచ్చే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కమ్ముకున్న మబ్బులు.. భారీ వర్షం

మహమ్మద్‌నగర్: మహమ్మద్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుండే మబ్బులు కమ్ముకుని భారీ వర్షం కురిసింది. దింతో అధికారులు రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు గ్రామాల్లో చాటింపుతో పాటుగా వాట్సప్ గ్రూప్‌లలో అధికారులు ప్రజలకు సూచనలు చుస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

సందడిగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



భిక్కనూరులో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నసురుల్లాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటిపైన జాతీయ జెండాని కట్టి దేశభక్తిని చాటుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్రమోడీ గారు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. దేశ ప్రధాని పిలుపు మేరకు నసురుల్లాబాద్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో షాపులకి, ఇండ్లకి జాతీయ జెండాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు, సభ్యులు సతీష్, ప్రధాన కార్యదర్శి మండల ఉపాధ్యక్షులు శేఖర్, బూత్ అధ్యక్షులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నాయకులు జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బాగంగా మండలకేంద్రంలో జాతీయ జెండాలతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్, జిల్లా కార్యదర్శి బస్వారెడ్డి, యాదగిరిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అనీల్, ఆయాగ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

పాల్వంచ: ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు తోట బాల్‌రాజ్ అన్నారు. గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీని పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షుడు పోసు అనీల్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలో గురువారం బీజేపీ నాయకులు తిరంగార్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల పునాదులపై సాధించిన స్వాతంత్ర భారత్ ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో నేటి పోటి ప్రపంచంలో అన్ని దేశాలకు వెనక్కి నెడుతూ విశ్వగురువుగా వెలుగొందుతుందని అన్నారు. రాబోయ్యే రోజుల్లో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడి వికసితభారత్ వైపు పరుగులు తీస్తుందని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఏర్పాటుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, పిట్ల శ్రీనివాస్, టౌన్‌అధ్యక్షుడు రాము, నాయకులు నరేష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థిరంగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం గ్రామంలో వీధుల గుండా జాతీయ జెండాను పట్టి ర్యాలీ నిర్వహించారు. ఇందులో తాడ్వాయి మండల బీజేపీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ పైడి ఎల్లారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు , ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, రాష్ట్ర ఆర్టీకల్చర్ కన్వీనర్ గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరావు, హోటల్ శ్రీను, మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, బాలాజీ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ముదాం దత్తాత్రేయ, బూత్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మద్నూర్ మండలంలో అధికారుల అప్రమత్తం



లింబూర్- వాడి మధ్య వాగు పరిశీలిస్తున్న అధికారులు

మద్నూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ఉమ్మడి మద్నూర్ మండలంలో అప్రమత్తంగా ఉన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించడంతో ఉమ్మడి మద్నూర్ మండలంలో అధికారులు అప్రమత్తమై డోంగ్లి మండలంలో లింబూర్ వాడి మధ్య వాగును, మద్నూర్ గోజాగావ్ మధ్య మంజీరా వాగును ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. వాడి - లింబూర్ మధ్య వాగు ప్రవహించడంతో గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా లింబూర్ నుంచి ట్రాక్టర్ ద్వారా వాడి గ్రామానికి విద్యార్థులను, గ్రామస్తులను తరలిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఎలాంటి విపత్తును అయిన ఎదుర్కొవడానికి సంబంధిత శాఖల అధికారులు సిద్ధం కావాలని అన్నారు. ప్రజలు భారీ వర్షంలో వాగులు దాటడం, విద్యుత్ స్తంభాలను తాకడం, చెట్ల కింద ఉండటం చేయరాదనీ సూచించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని అన్నారు. భారీ వర్షంలో అత్యవసర పరిస్థితిని ప్రజలు ఎదుర్కొంటే వారి కోసం మండల తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 08464 293099.

గ్రామ మహిళా సంఘాలే కీలకం

రామారెడ్డి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామ మహిళ సంఘాల కీలకమని ఐకెపి సిసి దుర్గాదాస్ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామంలో ఎస్‌బిఐ బ్యాంకు సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళాశక్తిలో భాగంగా కోటిమంది మహిళలని కోటీశ్వరుల్ని చేసే ప్రయత్నములో నూతన మహిళా సంఘాలు ఏర్పాటు చేయుట జరిగిందని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం పద్మావతి, సిసి దుర్గాదాస్, నేతలు , నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

రామారెడ్డి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాపూర్ చౌరస్తా వద్ద గురువారం సాయంత్రం ముమ్మరంగా వాహనాలను తనిఖీలను నిర్వహించారు. రామారెడ్డి ఎస్సై లావణ్య నేతృత్వంలో వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు జరిమానా విధించారు. ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు అతివేగంగా వెళ్లకుండా నిబంధన ప్రకారం వాహనాలు నడపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్సై రాము, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

తప్పిపోయిన పాపను గుర్తించి తల్లికి అప్పగింత

కామారెడ్డిటౌన్,ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్‌బీ నగర్‌కు చెందిన నాలుగు సంవత్సరాల పాప కడమంచి లాస్య గురువారం ఉదయం తప్పిపోగా పట్టణ పోలీసులు గుర్తించి తన తల్లి జానకికి అప్పగించారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ నరహరి మాట్లాడుతూ జానకి తన భర్త నర్సింలు కలిసి పాపను ఇంట్లో ఉంచి బయటకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో లాస్య బయటకు వెళ్లి తప్పిపోయింది. ఇంటికి వచ్చిన పాప తల్లిదండ్రులు పాపకనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారని తెలిపారు. వెంటనే ఎస్ఐనరేష్,సిబ్బందితో గాలింపుచేపట్టి తప్పిపోయిన పాపను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించామని సీఐ తెలిపారు.

మంజీరా వరదతో అప్రమత్తమైన అధికారులు

మద్నూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మద్నూర్ గోజేగావ్ మధ్య ఉన్నటువంటి మంజీరా వాగుకు వరద రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.లోలెవెల్ బ్రిడ్జి పైనుంచి ప్రవహించే వరద మరింత పెరిగినట్లయితే మంజీరా పరివాహక గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోతుంది. ముందుగానే రెవెన్యూ అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి వారికి సంబంధించిన నిత్యవసర సరుకుల వివరాలను తీసుకున్నారు.

భూ సదస్సులను జయప్రదం చేయాలి

గాంధారి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఈ నెల 19న నిర్వహించనున్న భూ సదస్సులను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మోతీరాం నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన గాంధారిలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఈ భూ సదస్సులకు సీపీ ఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రెడ్ జాన్‌వెస్లీ, పార్టీ నాయకులు హాజరవుతారని అన్నారు. జిల్లాలో అనేక రకాలైనా ప్రభుత్వ భూములు దొరల దగ్గర మగ్గుతున్నాయని, పేద ప్రజలను ఆ భూమిలోకి రానియకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ప్రకాష్ నాయక్, కిషన్ రావు, మధు, రాజయ్య, పాల్గొన్నారు.

పాఠశాలల్లో గోకులాష్టమి వేడుకలు



గోపికల వేషధారణలో చిన్నారులు

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి ప్రైమరి పాఠశాలలో గురువారం గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు శ్రీకృష్ణ, గోపికల వేషదారణలు వేయించి ఉట్టి కొట్టించారు. పాఠశాలలో చిన్నారులు గోపికల వేషదారణతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

వాసవీ పాఠశాలలో..

దోమకొండ: దోమకొండ మండలకేంద్రంలోని శ్రీ వాసవీ పాఠశాలలో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, శ్రీ కృష్ణ, గోపిక వేషాధారణలో పాఠశాలకు రాగా పాఠశాలలో నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బొమ్మెర రవీందర్, కరస్పాండెంట్ బొమ్మెర రాంచంద్రం, ఉపాధ్యాయులు అందె మమత, ఇమ్మడి జ్యోతి, బొమ్మెర భార్గవి, ఐరెని శ్రీనిధి, నీల స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని లింగంపల్లి శ్రీ కృష్ణ మందిరం జన్మాష్టమి వేడుకలకు అన్ని విధాలుగా ముస్తాబు చేసినట్లు ఆలయ పీఠాధిపతి మహంత్ శ్రీ మచాలే బాబా గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని, స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, 11గంటల నుండి ఆలయంలో భగవద్గీత పారాయణం ఉంటుందన్నారు.

జ్వరం భయం

(5వ పేజీ తరువాయి)

క్లోరిన్ కలపడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా కొన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చెరువులు, బావులు, బోర్ల వద్ద ప్రజలు సహజంగా బట్టలు ఉతుకుతుంటారు. ఈ సీజన్‌లో ఈగలు, దోమల విజృంభణ ఎక్కువగా ఉంటుంది. దీంతో అతిసార వంటి వ్యాధులు అధికంగా సోకుతుంటాయి. వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పి, మూత్ర విసర్జన తగ్గిపోవడం లాంటి లక్షణాలతో ఆసుపత్రిలో చేరుతున్నారు.

రోగులతో ఆసుపత్రుల్లో కిటకిట

జిల్లాలో వైరల్ ఫీవర్‌తో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రజలు పరుగులు పెడుతుండడంతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. చిన్నా, పెద్ద అని తేడా లేకుండా సోకుతుండడంతో ఇంట్లో ఉన్న నలుగురైదుగురు ఆసుపత్రుల్లో చేరి చికిత్సలు తీసుకుంటున్నారు. ఈగలు వాలిన కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల టైఫాయిడ్ రోగాల భారిన పడుతున్నవారు చాలానే ఉంటున్నారు. ఈ విషజ్వరాలు అత్యధికంగా వెనుకబడిన ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, తండాలు, మురికి వాడల్లో సోకుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతాలలో ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజలే ఉండడంతో ఆర్థిక స్తోమత లేక వైద్యం కోసం స్థానికంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఏరియా, జీజీహెచ్ ఆసుపత్రులకు తరలుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రైవేట్ ఆసుపత్రులలో సైతం రోగుల సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయా ఆసుపత్రుల వైద్యులు పేర్కొంటున్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమతెరలు వాడడంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇంటిని శుభ్రం చేసేప్పుడు డెటాయిల్ లాంటి వాటిని ఉపయోగించాలని పేర్కొంటున్నారు. చేతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచిస్తున్నారు.

కొండాపూర్‌లో కుట్టుమిషన్ల పంపిణీ

రాజంపేట,ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామస్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో గురువారంఐకేపీ ఏపీఎం రాజారెడ్డి చేతులమీదుగా కుట్టుమిషన్లు పంపిణీచేశారు.ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ వెంకటలక్ష్మీ మాట్లాడుతూ గ్రామంలో ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం నిర్వహించి స్వరాజ్య సంస్థ ద్వారా మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీచేయడం జరిగిందని మహిళల నైపుణ్యత పొంపొందే విధానంలో మహిళలు ముందంజలో ఉండాలని మహిళసాధికారతను సాధించాలన్నారు. సంస్థ ద్వారా బ్యూటిషియన్, ఫ్యాషన్ డిజైనర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ,పంచాయతీ కార్యదర్శి శ్రీజ, ట్రైనర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

17, 18న వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

భిక్కనూరు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని ఆర్యవైశ్య అన్నసత్రంలో శ్రీ సిద్దరామేశ్వర ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17, 18న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య సేవా సంఘం ప్రతినిధులు గురువారం తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రెండు రోజుల పాటు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇందులో బాగంగా మండలకేంద్రంలో భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్, ఎస్సై ఆంజనేయులు, తహసీల్దార్ సునీత, అధికారులకు సంఘం ప్రతినిధులు ఆహ్వానపత్రికలను అందజేశారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

జుక్కల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మారుతి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రోజు పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న నాలుగు రోజులు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ప్రజలందరూ అత్యవసర సమయంలో తప్ప మిగతా సమయాలలో ఎవరు బయటకు వెళ్ళవద్దని ఆయన తెలిపారు రైతులు వర్షాలు కురిసేటప్పుడు పంపు మోటార్ల వద్దకు వెళ్ళవద్దని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో కూలిపోయి ఇండ్లలో ప్రజలు ఎవరు ఉండ వద్దు. విద్యుత్ స్తంభాలకు పిల్లలను దూరంగా ఉంచాలి, గ్రామీణ ప్రాంతాలలో ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం గంగారం, ఎంపీఓ రాము, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - వార్-2
ప్రియా 70 - వార్-2
ప్రియా 35 - మహావతర్ నరసింహ

బాన్సువాడ

మహేశ్వరి - కింగ్‌డమ్
వెంకటేశ్వర - కూలీ

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	120	140	170
వెన్‌కాబ్(కిలో)	130	160	190

